# వైభవంగా టాంటెక్స్ సాహిత్యవేదిక ప్రథమ వార్షికోత్సవం

ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం(టాంటెక్స్) సాహిత్య వేదిక ప్రథమ వార్షికోత్సవం డల్లాస్ నగరంలో హిందూ దేవాలయంలో ఈ రోజు వైభవంగా జరిగింది. సంగీత, సాహిత్య సమ్మేళనాలతో నాలుగు విభాగాలుగా జరిగిన ఈ కార్యక్రమం ఆహూతులను అలరించిం ది.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రముఖ సాహితీవేత్తలు గొల్లపూడి మారుతీరావు, బలభద్రపాత్రుని రమణి, రాళ్లబండి కవితాప్రసాద్, తెలుగు అకాడమీ సంచాలకులు ఆచార్య ప్రతాపరెడ్డి, సినీ గాయకుడు జి.ఆనంద్ తదితరులు హాజరయ్యారు. టాంటెక్స్ అధ్యక్షురాలు శ్యామ రుమాళ్ల స్వాగతోపన్యాసం చేశారు. తానా కార్యదర్శి ప్రసాద్ తోట కూర ఆధ్వర్యంలో సాహిత్య గోష్ఠి నిర్వహించారు. 'తెలుగు సినిమాలపై నవలల ప్రభావం ' అనే అంశంపై బలభద్రపాత్రుని రమణి ప్రసంగించారు. 'ఆత్మకథల కథ' అంశంపై గొల్లపూడి మారుతీరావు సోదాహరణంగా వివరించారు.



చంద్రశేఖర్ కన్నెగంటి నిర్వహణలో జరిగిన సభలో 'తెలుగుభాషప్రాశస్త్యం-భవిష్యత్తు' 'తెలుగుకు ప్రాచీన హోదా' అంశాలపై డా.ప్రతాపరెడ్డి ప్రసంగించారు. రాళ్లబండి కవితా ప్రసాద్ అవధానం ఆహూతులను అలరించింది. ఆచార్య పుదూర్ జగదీశ్వరన్ దీనికి సంధానకర్తగా వ్యవహరించారు. పులిగండ్ల విశ్వనాథం, డా.ఆళ్ల శ్రీనివాసరెడ్డి, లంకా చంద్రశేఖర్, డా.రమణ జువ్వాడి, రావు కల్వం, వంగూరి చిట్టెన్‌రాజు, ప్రసాద్ తోటకూర, కె.సి.చేకూరి పృచ్ఛకులుగా వ్యవహరించారు. అనంతరం జి.ఆనంద్ సంగీత విభావరి జరి గింది.

బహుముఖ ప్రజ్ఞాశాలి గొల్లపూడి మారుతీరావును ప్రసాద్ తోటకూర సభకు పరిచయం చేసారు. ఆయన తన ఉపన్యాసంలో ''ఆత్మకథల కథ'' అనే అంశంపై ప్రసంగిస్తూ తాను చదివిన అనేక మంది ప్రముఖుల ఆత్మకథలను సభకు పరిచయం చేస్తూ, ఆత్మకథల్లోని వివిధ కోణాల్ని, వాటిలో రాయదగిన, రాయకూడని అంశాలను ప్రస్తావించారు.

మధ్యాహ్న భోజన విరామం తర్వాత చంద్రశేఖర్ కన్నెగంటి నిర్వహణలో ప్రారంభమయిన రెండో విభాగంలో ''తెలుగుభాష ప్రాశస్త్యం–భవిష్యత్తు'' అనే అంశంపై డాక్టర్ ప్రతాప్ రెడ్డి ప్రసంగిస్తూ, తెలుగు భాషకు ప్రాచీన భాష హోదా ఎందుకు అవసరమో వివరించారు. ఆ తర్వాత రాళ్ళబండి కవితా ప్రసాద్ అవధానం మొదలయింది. ఎంతో వేగంగా, కేవలం 45 నిముషాల్లో ముగిసిన ఈ అవధాన కార్యక్రమం సభికుల్ని ఎంతో అలరించింది.

రాళ్ళబండి అలవోకగా పృచ్ఛకులు అడిగిన సమస్యల్ని పూరించిన వైనం సభని రంజింప చేసింది. పూదూరు జగదీశ్వరన్ ఈ అవధానానికి సంధానకర్తగా వ్యవహరించగా, పులిగండ్ల విశ్వనాథం, డాక్టర్ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, లంకా చంద్రశేఖర్, డాక్టర్ రమణ జువ్వాడి, రావు కల్వల, వంగూరి చిట్టెన్‌రాజు, ప్రసాద్ తోటకూర, కె.సి. చేకూరి తదితరులు పృచ్ఛకులుగా వ్యవహరించారు. అవధానం అనంతరం ప్రముఖ నేపథ్య గాయకులు జి.ఆనంద్ తన గాన మాధుర్యంతో సభని అలరించారు.

తేనీరు విరామం తర్వాత కె.సి. చేకూరి నిర్వహణలో గోష్ఠి మూడవ విభాగం మొదలయింది. స్థానిక రచయితలు, కవులు పాల్గొన్న ఈ విభాగంలో వంగూరి చిట్టెన్ రాజు, అత్తలూరి విజయలక్ష్మి, డాక్టర్ రమణ జువ్వాడి, ఆచార్య పుదూర్ జగదీశ్వరన్, చంద్రశేఖర్ కన్నెగంటి, నందివాడ ఉదయభాస్కర్, గాయత్రి భోగవల్లి, డాక్టర్ బోయరెడ్డి సుబ్రహ్మణ్యం, డాక్టర్ తారాకుమార్ రెడ్డి, డాక్టర్ నరసింహ రావు తదితరులు ప్రసంగించారు. డాక్టర్ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి తన జానపద గీతాలతో సభను హుషారెత్తించారు.

సాయంకాలం విశ్వనాథం పులిగండ్ల నిర్వహణలో నాలుగవ విభాగంలో శాస్త్రీయ సంగీత విభావరి మొదలయింది. శాంత పులిగండ్ల నేతృత్వంలో మంజు తెలిదేవర, గాయత్రి భోగవల్లి, వేదుల అపర్ణ, ధర్మవరపు శిరీష, అవధానుల విశాల గారి బృందం ఆలపించిన అన్నమయ్య, త్యాగరాజ కీర్తనలు సభను రసజగత్తులో ఓలలాడించాయి.

అనంతరం విశిష్ట అతిథులందరినీ టాంటెక్స్ అధ్యక్షురాలు శ్యామ రుమాళ్ళ, ఇతర కార్యవర్గ సభ్యులు దుశ్శాలువాతో, జ్ఞాపికతో సత్కరించారు. సాహిత్య వేదిక ఆవిర్భావానికి పునాది వేసిన వ్యవస్థాపకులు ప్రసాద్ తోటకూరను టాంటెక్స్ సాహిత్య వేదిక తరపున విశిష్ట అతిథులందరూ కలిసి సత్కరించారు. చివరిగా కె.సి.చేకూరి వందన సమర్పణతో ఈ వేడుకలు ముగిసాయి.



కె.సి.చేకూరి నిర్వహణలో జరిగిన సభలో స్థానిక రచయితలు, కవులు పాల్గొన్నారు. ఈ విభాగంలో వంగూరి చిట్టెన్‌రాజు, శ్రీమతి అత్తలూరి విజయలక్ష్మి, డా.రమణ జువ్వాడి, ఆచార్య పుదూర్ జగదీశ్వరన్,చంద్రశేఖర్ కన్నెగంటి, నందివాడ ఉదయభాస్కర్, గాయత్రి భోగవల్లి, డా.బోయరెడ్డి సుబ్రమణ్యాం, డా.తారాకుమార్. డా.నరసింహారావు తదితరులు ప్రసంగించారు. డా.ఆళ్లశ్రీనివాస రెడ్డి ఆలపించిన జానపదగేయాలు అలరించాయి.



విశ్వనాథం పులిగండ్ల నిర్వహణలో సాయంత్రం శాస్త్రీయ సంగీత విభావరి జరిగింది. శాంత పులిగండ్ల నేతృత్వంలో మంజు తెలిదేవర, గ్రాయత్రి భోగవల్లి, వేదుల అపర్ణ, ధర్మ వరపు శిరీష, అవధానుల విశాల బృందం అన్నమయ్య, త్యాగరాజు కీర్తనలు ఆలపిం చారు.

విశిష్ట అతిథులందరికీ శ్యామ రుమాళ్ల, కార్యవర్గ సభ్యులు సన్మానించారు. కార్యక్రమ విజ యవంతానికి కృషి చేసిన వారకి కృతజ్ఞతలు తెలిపారు. కె.సి.చేకూరి వందన సమర్పణ చేశారు.

